ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
సోమవారం 29 ఏప్రిల్ 2024

కవితకు పట్టిన గతే ఎంపీ అర్వింద్‌కు పడుతుంది 8లో..

స్కానింగ్ కేంద్రాలపై నిఘా
లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు 8లో..



తనిఖీలో గుర్తించి కాలం చెల్లిన వివిధ ఆహార పదార్థాలు(ఫైల్)

రెస్టారెంట్ కిచెన్ గదిని సీజ్ చేస్తున్న అధికారులు (ఫైల్)

కల్తీమయం

- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న రెస్టారెంట్లు...హోటళ్లు
- అదే దారిలో బిర్యానీ సెంటర్లు...ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

జగిత్యాల, మే 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోజురోజుకూ ఎక్కువవు తున్న రెస్టారెంట్లు, హోటళ్లు, బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, ఫుడ్ కోర్టులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. ఫలితంగా ప్రజారోగ్యం గుల్ల అవుతోంది. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు తీ సుకునే ఆహారం సర్వం కల్తీమయమై కడుపు రోగాల పుట్టగా మారుతోం ది. ప్రధానంగా జిల్లా కేంద్రంలో పలు రెస్టారెంట్లు, హోటళ్లు డబ్బు సంపా దనే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు తెలిసినా పట్టిం చుకోవడం లేదు. ఇలా చేయడం తప్పు అని చెప్పాల్సిన అధికారులు అడ పాదడపా మినహా తనిఖీలు చేపట్టకపోవడం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వా హకులకు వరంలా మారుతోంది. ఆహారానికి సంబంధించిన అన్ని వ్యాపా రాలకు ఆహార పరిరక్షణ, నాణ్యత ప్రమాణాల సంస్థ లైసెన్స్ మంజూరు చేయాలి. ఈ శాఖ సూచించే నియమ నిబంధనలను వ్యాపారులు విధిగా పాటించాల్సి ఉంటుంది. అలా పాటించని వ్యాపారులపై కేసులు పెట్టాలి. ఆహారాన్ని శ్యాంపిల్‌గా తీసి ల్యాబ్‌కు పంపించి, అందులో ఆహారం కల్తీ అయినట్లు తేలితే చట్టపరమైన చర్య లు తీసుకోవాల్సి ఉంటుంది.

● ఆహారంలో కల్తీ...ఇబ్బందులు

పాలల్లో చిక్కదనం కోసం నాసిరకం పాలపౌడర్లు, యూరియా, పిండి, నీళ్ల కలిపి విక్రయిస్తున్నారు. రంపపు పొట్టును టీ పొడితో కలపడం వల్ల ఊపిరితిత్తులు పాడై పోయే ప్రమాదం ఉంది. జంతువుల కళేబరాల నుంచి సేకరించిన ఎముకలను బట్టీలో అత్యధిక ఉష్ణోగ్రత పై మరిగించి తీసిన ద్రావణాన్ని వంటనూనెల్లో కలిపి ఉంచిన విక్రయిస్తున్నారన్న ఆ రోపణలు సైతం పలు ప్రాంతాల్లో వినిపిస్తున్నాయి. దీంతో జీర్ణకోశ వ్యా ధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు అంటున్నారు. ఆరోగ్య కరమైన జంతువు మాంసాన్ని 24 గంటల్లోపే వినియోగించాల్సి ఉంటుంది. చాలా హటళ్లలో చనిపోయిన జంతువుల మాంసాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచి విక్రయిస్తున్నారని విమర్శిస్తున్నారు. చికెన్, మటన్ బిర్యానీలు, తం దూరి చికెన్‌లో కస్టమర్లను ఆకట్టుకునేందుకు ఎక్కువగా హానికర రంగు లు వాడుతున్నారు. నిషేదానికి గురైన క్యాట్ ఫిషలను సైతం జిల్లాలో ని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మిరప కాయల్లో ఎరుపు రంగు రావడానికి సూడాన్ రంగులు వాడుతుంటారు. పసుపులో మెటానిల్ ఎల్లో అనే పదార్థాన్ని కలుపుతుంటారు, వీటిని వం టలో వినియోగిస్తే క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఆహారాన్ని వండే సమయంలో కాచిన నూనెనే మళ్లీ మళ్లీ కాచి వండుతు న్నారు. దీనితో క్యాన్సర్, అల్సర్ వచ్చే ప్రమాదముంది. చిన్న చిన్న హోట ళ్లు, కర్రీ పాయింట్లలో వేడి వేడి కూరలు, పప్పు, సాంబరు వంటి ఆహార పదార్థాలు పల్చటి పాలిథిన్ కవర్లలో వేసి ఇస్తున్నారు. పదార్థాల వేడికి ప్లాస్టిక్ కరిగిపోయి తిన్న తర్వాత అనారోగ్యాన్ని కలిగిస్తాయి. షుగర్ లెస్ స్వీట్లలో అధికంగా స్క్రాకిన్ వాడుతుండటంతో అనారోగ్య సమస్యలు తలె త్తుతాయి.

● విచ్చలవిడిగా రెస్టారెంట్లు... బిర్యానీ సెంటర్లు..

జిల్లాలోని పలు రెస్టారెంట్లు, హోటళ్లు, బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు నిబంధనలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రెస్టారెంట్లు, హోటళ్ల ఏర్పాటు చేయాలంటే ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. లైసెన్స్ లేకపోతే తని ఖీల్లో దొరికినప్పుడు సెక్షన్ 63 ప్రకారం ఫుడ్ సేఫ్టీ కమిషన్ ద్వారా క్రి మినల్ కేసులు ఫైల్ చేస్తారు. నేరం రుజువైతే సుమారు 6 నెలల జైలు శిక్షతో పాటు రూ. 5 లక్షల జరిమానా విధించే అవకాశాలు న్నాయి. కాగా హోటళ్ల నిర్వాహకులు విధిగా ఆహార పదార్థాల్లో ప్రకృతి సిద్ధమైన రంగు లే వాడాల్సి ఉంటుంది. ఆహార పదార్థాల తయారీకి టేస్టింగ్ సాల్ట్ వాడకూడదు. రోజువారీ వాడే ఉప్పునే వాడాలి. కానీ ఈ నిబంధనలను సెం టర్ల నిర్వాహ కులు పాటించడం లేదనే విమర్శలున్నాయి.

● ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..

అన్ని రకాల హోటళ్లలో లోపలి భాగం, పరిసరాలు పరిశుభ్రంగా ఉం డాలి. డ్రైనేజీ వసతి బాగుండాలి. వంట వండి వ్యక్తి, వడ్డించే వ్యక్తులకు సంబంధిత హోటల్ యజమాని డాక్టర్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవా లి. ఇవి చాలా చోట్ల అమలు కావడం లేదు. పెద్ద హోటళ్లు, కొన్ని రెస్టా రెంట్లు మినహా మిగితా వాటిల్లో పరిశుభ్రత పాటించడం లేదు. భోజ నం, టిఫిన్ల తయారీకి నాసిరకం సరుకులు, కూరగాయలు వాడుతున్నా రన్న విమర్శలున్నాయి. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో ఉంచి మ రుసటి రోజు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. మాంసం సైతం ఇదే విధంగా ఫ్రిజ్‌లో ఉంచి వండుతున్నారు. ఈ విషయం ము న్సిపల్ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పలుమార్లు నిర్వహించిన దాడుల్లో బహిర్గతమైంది. ఇటీవల జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ రెస్టారెంటులో ఫుడ్ సేఫ్టీ అధికారులు జరిపిన సోదాల్లో సైతం పలు అక్రమాలు వెలు గులోకి రావడంతో సంబంధిత రెస్టారెంట్ కిచెన్ గదిని అధికారులు సీజ్ చేశారు. ఇదిలా ఉండగా అధిక శాతం రోడ్డు సైడ్ వ్యాపారులు మురుగు కాలువలు, చెత్తకుప్పల పక్కన నిర్వహిస్తున్నా అడిగే నాథుడు కరువయ్యారు.

● జిల్లాలో సుమారు 500కు పైగా హోటళ్లు, దుకాణాలు

జిల్లాలో చిన్నా పెద్దా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, చాట్, నూడుల్స్ షాపులు, ఫుడ్ కోర్టులు, మెస్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఇలా అన్ని కలుపు



ఓ రెస్టారెంట్‌లో తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు(ఫైల్)

కుని సుమారు 500కు పైగా ఉన్నాయి. ఒక్క జిల్లా కేంద్రంలోనే సుమారు 50 దాకా ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతోంది. ఈ వ్యాపారం సంస్థల ద్వారా అధికారులు ఏడా దికి నిర్ధీత సంఖ్యలో శాంపిల్స్ సేకరించాలి. నెలలో కేవలం అంతంతమా త్రంగానే శాంపిల్స్ తీసి చేతులు దులుపుకుంటున్నారు. ఒకవేళ తీసినా ల్యాబ్‌కు వెళ్లేలోగా ఆహారం కుళ్లిపోతుంది. పలితంగా ల్యాబోరేటరీ పరీక్ష ల్లో కల్తీ గురించి సరైన నివేదికలు రావడంల లేదన్న విమర్శలు ఉన్నా యి. జిల్లాలో ప్రస్తుతం నడుస్తున్న చిన్న మధ్య తరగతి హోటళ్లలో 20 శాతానికి మించి అనుమతులు లేవన్నది బహిరంగ రహస్యంగా తయారైంది.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష

జిల్లాలోని రెస్టారెంట్లు, హోటల్ యజమానులు నిబంధనలు ఉల్లంఘి స్తే చర్యలు తప్పవని ఇటీవల జగిత్యాలలో తనిఖీలు నిర్వహించిన సంద ర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష హెచ్చరించారు. వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

అడిషనల్ కలెక్టర్ రాంబాబు



తిప్పన్నపేట ఐకేపీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాంబాబు

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 28 : జగిత్యాల జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపడుతున్నామని, అడిష నల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. ఆదివారం జగిత్యాల మండలంలోని తిప్పన్న పేట, గోపాల్‌రావుపేట గ్రామాల్లోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ఎ ప్పటికప్పుడు కొనుగోళ్లను ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, కమిటీసభ్యుల సమన్వయంతో వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఐకేపీ ద్వారా 135, ప్యాక్స్ డీసీఎం ద్వారా 290, మెప్మా ద్వారా1, మొత్తం 426 కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఆరు లక్షల యాభైఐదువేల క్వింటాళ్ల వరిధాన్యాన్ని సేకరణ చేశామని తెలిపారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర్‌రావు, ఏపీఎం ఓదెల గం గాధర్, సీసీ విద్యాసాగర్ ఉన్నారు.

కథలాపూర్: మండలంలోని సెర్ప్, ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా కొనసాగుతున్నట్టు సీఈవోలు తెలి పారు. సిరికొండ విండో పరిధిలోని రెండు గ్రామాల్లో 72 మంది రైతుల నుంచి 7420 క్వింటాళ్లు, భూషణరావుపేట సింగిల్ విండో పరిధిలోని 12 కేంద్రాల్లో 31 వేల క్వింటాళ్లు, సెర్ప్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 11 కేంద్రాల్లో 22 వేల క్వింటాళ్ల చొప్పున కొనుగోళ్ళు జరిపామని ఏపీఎం నరహరి చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కౌన్సిలర్

జగిత్యాల, మే 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్(స్వతంత్ర) హనుమాండ్ల జయ శ్రీ-రఘు దంపతులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆదివారం నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం మోపా ల్ గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షం లో పార్టీలో చేరారు. దంపతులకు ఎమ్మెల్సీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృ ద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందన్న నమ్మకంతో పలువురు స్వచ్ఛందంగా కాం గ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల చాంబర్ ఆఫ్ కామ ర్స్ అధ్యక్షుడు కంటాల శ్రీనివాస్, నాయకులు కొక్కుల గంగాధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 28 : అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి అన్నా రు. నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జీవన్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చైర్ పర్సన్ ఆ ధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు 21, 22 వార్డుల్లో ఇంటింటా, బట్టల వర్తక వ్యా పార సముదాయాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం జ్యోతి మాట్లా డు తూ మాది చేత ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదన్నారు. అనంతరం ప ట్టణంలోని సుమంగళి గార్డెన్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ఆత్మీయ సమ్మే ళనం పాల్గొని మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు కాంగ్రెస్ అభ్య ర్థి జీవన్ రెడ్డికి మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై ద్యుడు గురువారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, నాయకులు గిరి నాగభూషణం, రాంచందర్‌రెడ్డి ఉన్నారు.

నేడు నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు సోమవా రం చివరి రోజని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలాసత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఉపసంహరించుకునే వారు నిర్ధీత నమూనాతో కలెక్టరేట్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్ల ఉపసంహ రణకు వచ్చే దరఖాస్తులను ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం అనుమతించబోమని స్పష్టం చేశారు. నామినేష న్లను ఉపసంహరించుకునే వారు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్యాల, ఏప్రిల్ 28: మండలంలోని తక్కళ్లపల్లి జడ్పీ హెచ్ఎస్‌లో 2003-04లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించా రు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యా యులను సత్కరిం చారు. ఒకరికొకరు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆ త్మీయ సమ్మేళనంతో కలుసుకోవడం పట్ల అభినందనలు తెలుపుకున్నారు

బీఆర్ఎస్ హయాంలోనే జగిత్యాల అభివృద్ధి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ హయాంలోనే జగిత్యాల అన్ని రంగాల్లో అభివృద్ధి, చెందిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియం, ఎస్‌కేఎన్ఆర్ కళాశాల మై దానం, రోటరీ పార్క్, ధరూర్ క్యాంపులో వాకర్స్ సభ్యుల ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజామాబా ద్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ జగిత్యాలలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలతో బీద, మధ్య తరగతి ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. జగిత్యాలకే తలమానికంలా డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించామన్నా రు. బీఆర్ఎస్ మెనిఫెస్టో ద్వారా నిరుపేదలకు లబ్ధి చేకూ రుతుందన్నారు. ఎంపీగా గోవర్ధన్‌ను గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి, నాయకులు గట్టు సతీష్, గోళి శ్రీనివాస్, కూతురు రాజేష్, సత్యం, శ్రీలత, అనీల్, శంకర్, మల్లేశం, గిరి ఉన్నారు.

బీఆర్ఎస్ తోనే అన్నివర్గాలవారికి న్యాయం

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 28 : బీఆర్ఎస్ తోనే అన్నివ ర్గాల ప్రజలకు న్యాయం జరుగుతందని జిల్లా పరిషత్ అ ధ్యక్షురాలు దావ వసంతసురేష్ అన్నారు. ఆదివారం జ గిత్యాల రూరల్ మండలం పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జడ్పీచైర్ పర్సన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మారం గ్రా మానికి చెందిన కావ్యకు ఎంబీబీఎస్ సీటుకు ఎంపికవ డం పట్ల కావ్యను అభినందించారు.

నేడు వస్త్ర ఉత్పత్తులపై వర్క్‌షాప్

సిరిసిల్ల రూరల్ ఏప్రిల్ 28: సిరిసిల్ల పట్టణంలో వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లపై హైదరాబాద్ పత్తర్ ఘట్‌కు చెందిన వ్యాపారులు సోమవారం వర్క్‌షాప్ ఏర్పాటు చేయనున్న ట్లు వ్యాపారులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శివనగర్ శివాలయంలో సోమవారం ఉదయం 11 గంట లకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పట్టణం లోని మ్యాక్స్ సంఘాలు, ఎస్ఎస్ఐ యూనిట్లు ఆసాములు, యజమానులు పరిశీలించి వస్త్ర ఆర్డర్లను పొందాలని, ఉ పాధి అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు సమస్యలపై ఏనాడైనా పోరాడారా..?

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేసిన ఘనత బీజేపీదే
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

హుజూరాబాద్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్, కాం గ్రెస్ అభ్యర్థులు వినోద్‌కుమార్, రాజేందర్‌రావు ఏనాడైనా ప్రజా సమస్యలపై పో రాడారా అని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ప్రశ్నించారు. హుజూరాబాద్‌లో ఇంటింటా బీజేపీ పేరుతో ఎన్నికల ప్రచారం ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అ నంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరి ధిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీజేపీ పార్టీదన్నారు. కరీం నగర్-వరంగల్, సిద్దిపేట, హనుమకొండ నేషనల్ హైవేల అభివృద్ధికి నిధులు తెచ్చిన చరిత్ర తనదన్నారు. ఐదేళ్లలో వేలాది కోట్ల రూపాయలు గ్రామపంచా యతీలకు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామ న్నారు. గతంలో ఎంపీగా ఉన్న వినోద్‌కు మార్ కేసీఆర్ కుటుంబానికి మూటలు మోశాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఈ ఎన్నికల తర్వాత ఐదేళ్ల వరకు వ్యాపారాలు చేసుకుం టారే తప్ప ప్రజలకు కనబడరన్నారు. స్వదేశీ భారతీయ జనతా పార్టీకి...విదేశీ యుడు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి మధ్య లోక్ సభ ఎన్నికల పోరు జరు గు తుందన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొనే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ ల్లో భయాందోళనలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ విష ప్రచారం చేస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతను కప్పిపుచ్చు కోవడానికే బీజేపీపై బురదజల్లుతున్నారన్నారు. తాను పక్కా లోకల్... బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్ అని, కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల తర్వాత కనబడరన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, గంగిశెట్టి రాజు, మాడ గౌతమ్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌చంద్రారెడ్డి, కిషన్, లింగారెడ్డి, రమేష్, వి విజయ్, సంజీవ్, సంజీవరెడ్డి, రాజు, వేణు, కుమార్, ప్రవీణ్, ప్రభాకర్, శశిధర్, కరుణా కర్, ముత్యంరావు, రాజు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బండి సంజయ్‌కుమార్

జిల్లా తైక్వాండో అకాడమీ కార్యవర్గం ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికయిన సన్ రైస్ తైక్వాండో నూతన కార్యవర్గం

జగిత్యాల, మే 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పురాణపే టలో గల సన్‌రైస్ తైక్వాండో అకాడమీలో ఆదివారం జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్య వర్గం 2024 నుంచి 2028 సంవత్సరం కాలానికి ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ప రిశీలకుడిగా తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ నుంచి జిల్లాపల్లి వెంకటస్వామి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పలికొండ గంగాధర్ వ్యవహరించారు. జగిత్యాల జిల్లాలోని తైక్వాండో క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన ఛైర్మన్‌గా మంచాల కృష్ణ, ప్రెసిడెంట్‌గా కోల గంగారావు, జనరల్ సెక్రటరీగా గందె సంతోష్, కోశాధికారిగా గందె శ్రీనివాస్, వైస్ ప్రెసి డెంట్‌లుగా ఎండీ యాసిన్, డాక్టర్ బీ మేశ్వర్, రమేష్, జనరల్ సెక్రట రీలుగా ఎండీ సోహెబ్ సిద్దిక్, జిల్లా మహెందర్, సలావుద్దీన్, ఈసీ మెంబర్‌గా ఎన్ శ్రీనివాస్, రాంప్రసాద్, శివకృష్ణ, అథ్లెటిక్ ప్లేయర్‌గా దరణీధర్‌లను ఎన్ను కున్నారు.

నూతన కార్యవర్గాన్ని ఛైర్మన్ మంచాల కృష్ణ అభినందించి సత్కరించారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలకు ఓట్లడిగే అర్హత లేదు

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ఏప్రిల్ 28 : రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలకు ఓ ట్లడిగే అర్హత లేదని, ఇందిరమ్మ రాజ్యం కోసం కేంద్రంలో కాం గ్రెస్ పార్టీకి తిరిగి పట్టం కట్టాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిలతో కలిసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదివారం పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడ లిలో ఎన్నికల ప్రచార కార్నర్ మీటింగ్‌లో పా ల్గొన్నారు. అం తకుముందు పార్టీ శ్రేణులు, అభిమానులు పోలీస్‌స్టేషన్ కూ డలి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో స్వాగ తం పలికి ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేదల పెన్నిదిగా పేరున్న కాక మనుమడిగా గడ్డం వంశీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రాములుగౌడ్, ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీ నర్ స్వామి, జడ్పీటీసీ రాజేందర్‌రావు పాల్గొన్నారు.

బుగ్గారం : మండల కేంద్రంలో ప్రజల అభిప్రాయం మేర కు మండల కేంద్రంలో ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అ భ్యర్థి గడ్డం వంశీ మండల కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పా ర్టీకి ఓట్లు వేసి కేంద్రంలో ఆదికారం కట్టబెట్టాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, ఉపాధ్యక్షులు నర్సగౌడ్ పాల్గొన్నారు.

గొల్లపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోపే 6 గ్యారెంటీలలో 4 గ్యారెంటీలను అమలు చేసిం దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీతో కలిసి మండల కేంద్రం లో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్ల మెంట్ ఎన్నికల్లో కాక మనువడు వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ లను చిత్తుగా ఓడించాలని, కార్యకర్తలు సైనికుల్లా పని చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తిరుపతి, ఎంపీటీ సీ లక్ష్మణ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మానకొండూర్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఆదివారం మానకొండూర్‌లో సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. తూర్పు దర్వాజ బస్టాండ్ వద్ద జమ్మికుంట నుంచి కరీంనగర్ వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు డబ్బు తీసుకెళ్తున్న వారు ఆధారాలు ఉంచుకోవాలని చెప్పారు. 50వేల రూపాయలకు మించి తీసుకెళితే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వాహనదారుడి మృతి



హేమంత్(ఫైల్)

ఫైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 28: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి సంతోష్‌నగర్‌లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరుక హేమంత్(22) మృతి చెందాడు. శనివారం అర్ధరాత్రి బస్సుకు హైద్రాబాద్‌కు వెళ్లాల్సిన మిత్రుడికి వీడ్కోలు పలికేందుకు హేమంత్ మిత్ర బృందం షిర్కే బస్టాప్‌కు వెళ్లారు. అక్కడ వేరే మిత్రుడి వాహనాన్ని తీసుకున్న హేమంత్, మణికంఠలు సంతోష్‌నగర్ వైపు వెళ్లారు. ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కరెంట్ పోల్‌ను బలంగా ఢీకొన్నది. ఈ ప్రమాదంలో హేమంత్ తల, మొహంపై బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ వెనకాల ఉన్న మణికంఠ గాయపడ్డాడు. కాగా 25 రోజుల క్రితమే హేమంత్ సింగరేణిలో ఉద్యోగం సాధించాడు. కారుణ్య నియామకాల కింద హేమంత్ తండ్రి శంకర్ మెడికల్ ఇన్వాలిడేషన్ అవడంతో యాజమాన్యం 25 రోజుల క్రితం వకీల్‌పల్లె గనిలో పోస్టింగ్ ఇచ్చింది.

హార్వెస్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 28: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి హార్వెస్టర్ ఢీకొన్న సంఘటనలో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన గాజులపల్లి ముత్యం తీవ్ర గాయాలపాలయ్యాడని ఎస్‌ఐ రమాకాంత్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన మహారాష్ట్రకు చెందిన హార్వెస్టర్ డ్రైవర్ రాంనేని రాజబాపుపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. ముత్యం తన ద్విచక్రవాహనంపై గొల్లపల్లికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా బొప్పాపూర్ శివారులో ఎదురుగా వస్తున్న హార్వెస్టర్ ముత్యం బైక్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగిందన్నారు.

కాగితాలకే పరిమితమైన అటవీ ప్లాంటేషన్

● ప్లాంటేషన్ లేకున్నా మొక్కల కాపాలాదారు..?
● అధికారి తీరుతో ప్రభుత్వ ఖజానా పక్కదారి?

కోనరావుపేట, ఏప్రిల్ 28: కోనరావుపేట మండలం శివంగలపల్లి బీట్ పరిధిలో అటవీ ప్లాంటేషన్ కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారి తీరుతో ప్రభుత్వ ఖజానా పక్కదారి పడుతోందనే ఆరోపణలు ఉన్నాయి. నాటిన మొక్కలను సంరక్షించకపోయినా సంరక్షిస్తున్నట్టు ఉన్నతాధికారులను నమ్మిస్తూ కాగితాలకే ప్లాంటేషన్‌ను పరిమితం చేసి ప్రభుత్వం నుంచి నిర్వహణ ఖర్చు చేస్తున్నామని బిల్లులు తీసుకుంటూ, వాచ్‌మన్ పేరు మీద బిల్లు పొందుతూ ఓ అటవీశాఖ అధికారి నిధులు కాజేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం శివంగలపల్లి బీట్ పరిధిలో 2022-23 సంవత్సరంలో కంపార్ట్మెంట్ నెంబర్ 176/3లోని 41 హెక్టార్లను ప్యాచ్ 1 ప్యాచ్ 2 ప్యాచ్ 3 మూడు భాగాలుగా ఏర్పాటు చేసి అందులో సుమారు 11 వేల మొక్కలను అటవీశాఖ అధికారులు నాటారు. కానీ అందులో నాటిన ఏ ఒక్క మొక్కను కూడా అధికారులు సంరక్షించలేదు. అందులో లేని మొక్కలు ఉన్నాయంటూ వాటి నిర్వహణకు ఖర్చులు ప్రభుత్వం నుంచి పొందుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

మొక్కలు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేశాం

- బాపు రాజు, వెంకటాపూర్, సెక్షన్ అధికారి



ఫారెస్టు పరిధిలోని 25 ఎకరాల్లో ప్లానిటేషన్ చేశాం. కొంత మంది భూములు ఆక్రమించుకుంటూ ఇవి మా భూములేనని పెట్టిన మొక్కలను ధ్వంసం చేశారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేశాం. ఆ భూములను కాపాడడానికి వాచర్‌ను నియమించాం. ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతున్నాం. కొంత మంది భూమిని ఆక్రమించుకు నేందుకు ప్రయతిస్తూ మొక్కలను ధ్వంసం చేస్తున్నారు.



మొక్కలు నాటినట్లు చూపుతూ ఏర్పాటు చేసిన బోర్డు

రాజన్న క్షేత్రంలో భక్తుల సందడి

వేములవాడ, ఏప్రిల్ 28: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తొలుత ఆలయ కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి, ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి ప్రవేశించి తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని తరించారు. కళాభవన్‌లో శ్రీ స్వామివారి నిత్య కల్యాణం, సత్యనారాయణ వ్రతం, బాలాత్రిపుర సుందరిదేవి ఆలయంలో కుంకుమ పూజ తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కును పెద్ద సంఖ్యలో భక్తులు చెల్లించుకున్నారు. అనుబంధాలయమైన బద్దిపోచమ్మ దేవాలయం, శ్రీ భీమేశ్వరాలయం సైతం భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

పీడీఎస్‌యూ రాష్ట్రకోశాధికారిగా రత్నం రమేష్ ఎన్నిక



రత్నం రమేష్

భగత్‌నగర్, ఏప్రిల్ 28: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర కోశాధికారిగా రత్నం రమేష్ ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో ఈ నెల 27న జరిగిన పిడిఎస్‌యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రత్నం రమేష్‌ను రాష్ట్ర కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రత్నం రమేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి సంఘం పట్ల అంకిత భావంతో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేసి సమస్యల పరిష్కారానికి, సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

సీపీఐ నాయకుడు సామల మల్లేశం మృతి

● సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు



సామల మల్లేశం(ఫైల్)

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 28: కార్మికవర్గం పక్షాన అలుపెరుగని పోరాటాలు, ఉద్యమాలు చేసిన సీపీఐ సీనియర్ నాయకుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల మల్లేశం(80)వృద్ధాప్యం, అనారోగ్యంతో కన్నుమూశాడు. ఆదివారం సిరిసిల్ల పట్టణం బీవై నగర్ స్వగృహంలో మల్లేశం పార్థీవదేహం ఉంచారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరమారావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు సంతాపం తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి సీపీఐ పార్టీ జెండా, పూలమాలలను మల్లేశం పార్థీవదేహంపై ఉంచి నివాళులర్పించారు. పవర్‌లూం, బీడీ పరిశ్రమకు నిలయమైన సిరిసిల్లలో మూడు దశాబ్దాల పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మల్లేశం పోరాటాలు చేశారని వారు పేర్కొన్నారు. సిరిసిల్ల రాయిని చెరువులో వేలాది మంది నిరుపేదలను సమీకరించుకొని పోరాటాలు చేసి వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించారన్నారు. మల్లేశం మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని అన్నారు. మల్లేశంకు భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాల జాతర



జగ్గసాగర్‌లో నృత్యాలు చేస్తున్న పోతరాజులు



అప్పారావుపేటలో బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 28: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో పోచమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం ఉదయం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. జాతర కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అమ్మ వారిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో బోనం తయారు చేశారు. బోనాలను నెత్తిన ఎత్తుకొని పోతురాజుల నృత్యాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పోచమ్మ ఆలయంకు చేరుకున్నారు. భక్తులు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలోగౌడ కులస్థులు, భక్తులు పాల్గొన్నారు.

● కొడిమ్యాల: మండలంలోని అప్పారావుపేట గ్రామంలో ఆదివారం పెద్దమ్మ బోనాల పండగను ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ఇంటికొక్క బోనం నెత్తిన పెట్టుకొని ఆలయానికి డప్పు చప్పుళ్లతో వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు గరిగంటి పర్వతాలు, ఎడ్ల కొమురయ్య, గరిగంటి మహిపాల్, మహేష్, గ్రామ మాజీ సర్పంచ్ గరిగంటి మల్లేశం, ముదిరాజు సంఘం సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

● బొప్పాపూర్‌కు చెందిన మహిళ మృతి ● భర్తకు తీవ్ర గాయాలు



నీతిరెడ్డి(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 28: నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన మహిళ నీతిరెడ్డి(40) అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. భర్త సురేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు.. మండలంలోని బొప్పాపూర్‌కు చెందిన సురేశ్ తన భార్యాపిల్లలతో కలిసి ఇటీవల హైదరాబాద్‌లో స్థిర పడ్డారు. భార్య నీతిరెడ్డి, కూతురు సమీక్ష ఉన్నారు. సురేశ్, దీప్తి దంపతులు తమ కూతురు సమీక్షను ఇంటి వద్ద ఉంచి నిర్మల్ జిల్లాలోని బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యానికి కారులో బయలుదేరారు. డిచ్‌పల్లి సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడడంతో నీతిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందింది.భర్త సురేశ్ తీవ్ర గాయాలతో బయట పడ్డాడు. నీతిరెడ్డి ప్రమాదంలో మృతిచెండంతో గ్రామంలో విషాదం నెలకొంది.

సౌదీ ప్రమాదంలో ఒకరి మృతి

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం



మహమ్మద్ నబీ(ఫైల్)

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 27: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ నబీ(53)సౌదీ అరేబియాలో ప్రమాదవశాత్తూ మృతిచెందగా మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరింది. నబీ గత కొన్ని రోజుల క్రితం సౌదీ అరేబియాలో ప్రమాద ఘటనలో మృతి చెందంగా గల్ఫ్ అవగాహన వేదిక చొరవతో మృతదేహం మాదాపూర్ గ్రామానికి చేరుకుంది. నబీ ఉపాధి కోసం కొన్ని సంవత్సరాల క్రితం గల్ఫ్‌కు వెళ్లాడు. గత నెల 30వ తేదీన నబీ పనిచేస్తున్న కంపనీలో ప్రమాదవశాత్తు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతదేహం స్వగ్రామం రప్పించడానికి నబీ తమ్ముడు మహమ్మద్ జావిద్ గల్ఫ్ కార్మిక అవగాహన సభ్యులైన ఫరూకు, అబ్దుల్ రఫీక్‌లను సంప్రదించడంతో వారు ఇండియన్, సౌదీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతదేహం స్వగ్రామానికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. కాగా నబీకి భార్య సరీఫాతోపాటు ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు.

క్రీడా ప్రాంగణంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోనరావుపేట, ఫిబ్రవరి 17: ప్రభుత్వం నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనువైన ప్రదేశంలో స్థలాలు లేకపోవడంతో క్రీడా ప్రాంగణంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆడుకునేందుకు యువకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయాలని క్రీడాకారులు కోరు తున్నారు. ఇప్పటికైనా క్రీడా ప్రాంగణాల నిర్వహణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.



సుద్దాలలో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం

ధాన్యం కుప్పలపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

● మాజీ సర్పంచ్‌కు గాయాలు

చందుర్తి ఏప్రిల్ 28: రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పలపైకి ఓ ట్రాక్టర్ దూసుకెళ్లి బోల్తా పడడంతో డ్రైవింగ్ చేస్తున్న మాజీ సర్పంచ్‌కు తీవ్ర గాయాలైన సంఘటన చందుర్తి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. చందుర్తి మండల కేంద్రంకు చెందిన మాజీ సర్పంచ్ మర్రి మల్లేశం చందుర్తి నుంచి ట్రాక్టర్‌పై మోత్కురావుపేటకు వెళుతుండగా చందుర్తి శివారులోని రైతు వేదిక వద్ద రోడ్డుపై పోసిన ధాన్యం కుప్పల పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న మల్లేశంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మల్లేశంను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై విచారణ జరుగుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ టోర్నమెంట్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అసోసియేషన్ బాధ్యులు



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 28: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న సీనియర్ ఇంటర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. మెదక్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన పోటీలో కరీంనగర్ జట్టు విజయం సాధించగా, ఆదిలాబాద్ నల్గొండ జట్ల మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది. ఖమ్మం, ఆదిలాబాద్ జట్ల మధ్య జరిగిన పోటీలో ఆదిలాబాద్ జట్టు విజయం సాధించింది. వనపర్తి, మహబూబ్‌నగర్ జట్ల మధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది.

నిజామాబాద్, కరీంనగర్ మధ్య జరిగిన పోటీల్లో కరీంనగర్ జట్టు విజయం విజయం సాధించింది. టోర్నమెంట్ కరీంనగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణపతి, వైస్ ప్రెసిడెంట్ నాయుడు, కోశాధికారి సామల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్‌తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



బుర్ర రాజమ్మ(ఫైల్)

ఎలిగేడు, ఏప్రిల్ 28: మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు బుర్ర రాజమ్మ(108) ఆదివారం మృతి చెందారు. ఆమె భర్త బుర్ర లస్మయ్య 35ఏళ్ల క్రితం మృతిచెందాడు. రాజమ్మకు చనిపోయే వరకు షుగర్, బీపీ ఇతరత్రా వ్యాధులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు. ఆదివారం చనిపోగా గ్రామస్థులు తరలివచ్చి శ్రద్ధాంజలి ఘటించారు.

క్రేన్ బావిలో పడి కూలీ మృతి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 28: బావిలో పూడిక తీత పనుల్లో ప్రమాదవశాత్తు క్రేన్ బావిలో పడడంతో ఓ కూలీ మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో ఆదివారం ఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్‌ఐ మారుతి కథనం ప్రకారం.. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన అంజయ్య అనే రైతు తన వ్యవసాయబావిలో పూడిక తీత కోసం మండలంలోని ఫాజుల్‌నగర్‌కు చెందిన దండుగుల కొమురయ్యకు కాంట్రాక్టు ఇచ్చాడు. ఆదివారం యాదావిధిగా బావిలో నుంచి మట్టి తీసే క్రమంలో బావి పక్కనే ఉన్న క్రేన్‌తో పాటు క్రేన్ నడుపుతున్న దండుగుల మల్లవ్వ(70), దేవయ్యలు బావిలో పడిపోయారు. మల్లవ్వకు తీవ్ర గాయాలు కాగా అక్కడే మృతి చెందింది. దేవయ్యకు స్వల్ప గాయాలు కాగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. కుమారుడు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ మారుతి పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన మల్లవ్వ మృతదేహంను తీసేందుకు పోలీసులు ప్రత్యేకంగా క్రేన్ ఏర్పాటు చేసి బావిలో నుంచి మృతదేహంను బయటకు తీశారు. క్రేన్‌తో పాటు మల్లవ్వ బావిలో పడే సమయంలో బావిలో కొమురయ్య, గంగమణి ఉన్నట్లు బాధితులు తెలిపారు. మల్లవ్వ కుమారుడు, కోడలు కలిసి బావిలు గుత్తకు పట్టుకుని జీవిస్తుంటారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహంను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

స్కానింగ్ కేంద్రాలపై నిఘా

● జిల్లాలో మగపిల్లల జననమే ఎక్కువ.. ● ఆడ పిల్లలు వద్దు అనుకుంటుండడమే కారణం

● ప్రైవేటు ఆసుపత్రులపై అధికారుల నజర్

జగిత్యాల, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి): ఆడి పిల్లల కంటే మగ పిల్లలే అధికంగా జన్మిస్తున్నారు. పలువురు దంపతులు ఆడ పిల్లలు వద్దు అనుకుంటుండడం, అందుకు తగ్గట్టుగా కాసులకు కక్కుర్తి పడుతున్న పలు స్కానింగ్ సెంటర్లు, ప్రైవేటు ఆసుపత్రులు గుట్టు చప్పుడు కాకుండా సహకరించడం ఫలితంగా ఆడ పిల్లల జననం తగ్గుతోంది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జనాబాలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. గత యేడాది కాలంగా జన్మిస్తున్న పిల్లల్లో మగ వారే ఎక్కువగా ఉంటున్నారు. ఆడ పిల్లల జననం తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తోంది. 2011 జనాబా లెక్కల ప్రకారం జగిత్యాల జిల్లాలో 9,88,913 మంది జనాబా ఉన్నారు. ఇందులో పురుషులు 4,85,819 మంది, మహిళలు 5,03,094 మంది ఉన్నారు. ఆ తరువాత జనాబా లెక్కలను చేపట్టక పోవడంతో, మహిళల సంఖ్య ఎంత ఉందనే దానిపై స్పష్టత లేదు. 2024 ఫిబ్రవరి 8వ తేదీన అధికారులు ప్రకటించిన లెక్కల ప్రకారం జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7,08,481 మొత్తం ఓటర్లకు గానూ పురుషులు 3,40,448, మహిళలు 3,67,998, ఇతరులు 35 మంది ఉన్నారు. జిల్లాలో అబ్బాయిల కంటే అమ్మాయిల జనాబానే ఎక్కువగా ఉంటుందని బావిస్తున్న తరుణంలో గత యేడాది కాలంగా పుట్టిన శిశువుల లెక్కలు ఆందోళన కలిగిస్తున్నాయి.



జగిత్యాలలోని మాతా శిశుకేంద్రం

- స్కానింగ్ కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రుల సహకారం వల్లే..

జగిత్యాల జిల్లాలో కొన్ని స్కానింగ్ కేంద్రాలు, పలువురు ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు కాసులకు కక్కుర్తి పడి గుట్టు చప్పుడు కాకుండా లింగ నిర్ధారణ చేస్తుండడం, అబార్షన్లను చేస్తుండడం వల్ల ఆడ పిల్లల సంఖ్య తగ్గుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆడ పిల్లలు వద్దు అనుకుంటున్న పలువురు దంపతులు స్కానింగ్ కేంద్రాల్లో పుట్టే బిడ్డ ఆడనా, మగనా తెలుసుకొని ఆడపిల్లలు అని తెలిస్తే ఎవరికీ తెలి యకుండా అబార్షన్లు చేయించుకుంటున్నట్లు తెలుస్తోంది. అందుకే బాలి కల జననం తగ్గుతోందని వైద్య వర్గాలు బావిస్తున్నాయి.

● ఏడాది కాలంగా..

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో జరిగిన ప్రసవాల్లో గత ఏడాది కాలంగా చూస్తే బాలికల కంటే బాలురే ఎక్కువగా పుట్టారు. జిల్లాలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు 12,476 మంది శిశువులు జన్మించారు. ఇందులో 6,434 మంది మగ శిశువులు, 6,042 మంది ఆడ శిశువులు పుట్టారు. బాలికల కంటే బాలురు 392 మంది అధికంగా ఉన్నారు. బాలుర కంటే బాలికల సంఖ్య స్వల్ప తేడానే ఉన్నా.. రానున్న రోజుల్లో బాలికల సంఖ్య మరింత తగ్గితే..లింగ నిష్పత్తిలో తేడా పెరిగే అవకాశాలున్నాయి. ఈ-బర్త్ పోర్టల్‌లో పుట్టిన శిశువుల వివరాలతో పాటు, అందులో మగ, ఆడ పిల్లల వివరాలను సైతం గత యేడాదిగా నమోదు చేస్తున్నారు. ప్రతీ నెల ఎంత మంది పిల్లలు జన్మిస్తున్నారు. అందులో మగ, ఆడ పిల్లలు ఎంత మంది ఉంటున్నారే గణంకాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు అవుతున్నాయి.

పక్కాగా నిఘా పెడుతున్నాం..



జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, ప్రైవేటు ఆసుపత్రులపై పక్కాగా నిఘా పెడుతున్నాం. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసినా.. అబార్షన్లను నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. లింగ నిర్ధార ణపై ఎటువంటి పిర్యాదు రాలేదు. ఆసుపత్రులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

- డాక్టర్ పుప్పాల శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

'ప్రజా వ్యతిరేక శక్తులను ఓడిద్దాం'



తీర్మాన పత్రం అందజేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

మెట్‌పల్లి, ఏప్రిల్, 28: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశ భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టివేస్తున్న బీజేపీ మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇండియా కూటమి అభ్యర్థిగా రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షాకీర్, బెజ్జరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ తీర్మానం చేసిన పత్రాన్ని సీనియర్ నాయకుడు షాకీర్‌కు ఆటో యూనియన్ సంఘం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు, పేద వారికి ఎల్లవేళ అందుబాటులో ఉండి నిరంతరం సేవలు చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టితో గెలిపించాలని కోరారు. సీఎం బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టితో గెలిపించుకునేందుకు తమతో పాటు కుటుంబాలు అండగా ఉంటాయని షాకీర్‌కు ఆటో యూనియన్ సంఘం నాయకులు తీర్మానం చేసిన పత్రాన్ని అందజేసి మాటాఇస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు అబ్దుల్ హఫీస్, ఇల్లెందుల రాజు, కంభ సురేష్, ఆటోయూనియన్ అధ్యక్షుడు నవాబ్, జనార్ధన్, సుధాకర్, రమేష్, నితిన్, అరుణ్, సభ్యులు, పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వెల్గటూర్, ఏప్రిల్ 28: వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వారు చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందరూ ఒక్క చోట చేరి చిన్న నాటి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. 18 ఏళ్ల తరువాత అందరూ ఒక్క చోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్న పిల్లల్లా మారి చిందులు వేశారు. చిన్నప్పటి విషయాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను శాలువాలు కప్పి సన్మానించారు.

నియామకం



నియామకపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మెట్‌పల్లి, ఏప్రిల్ 28: బీసీ సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బందిల అశోక్‌ను నియామించినట్లు సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేష్‌ల ఆదేశాల మేరకు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు బోమ్మల శంకర్, మామిడాల శ్రీరీషకుమార్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, జిందం ప్రతాప్, బాలే అజయ్, సురేష్, మంచాల శివ, బాస నర్సింగరావు పాల్గొన్నారు.

నిలిచిన వేతనాలు

- రోడ్లపై పేరుకుపోతున్న చెత్తాచెదారం

- ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు



తక్కళ్లపల్లిలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

కథలాపూర్, ఏప్రిల్ 28: ఆరు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాకపోవడంతో పనులకు హాజరు కావడం లేదు. దీంతో మండలంలోని తక్కళ్లపల్లిలో రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇళ్ల నుంచి తెచ్చిన చెత్తను గ్రామస్థులు రోడ్లపై వేయడం వల్ల వ్యర్థాలను కుక్కలు చిందర వందరగా చేస్తున్నాయి. దీంతో రోడ్లపై నడిచే వారికి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ క్రమంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమకు జీతాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులు అధికారులకు విన్నవిస్తున్నా ఫలితం లేకపోవడం వల్ల నెల రోజుల కింద పని మానేశారు. ఈ నేపథ్యంలో చెత్తను తొలిగించే వారు లేకుండా పోయారు. దీంతో రోడ్లన్నీ చెత్తతో నిండిపోతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి మాసంతో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారును నియమించింది. ప్రత్యేకాధికారులు స్పందించి చెత్తాచెదారం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ఏప్రిల్ 27 : ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాడెంట్ పోతని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అరుణోదయ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో బాగంగా క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి 90 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించగా వారిలో 30 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో సెలక్షన్ అయ్యారని వారికి ఈ నెల 29న హైదరాబాదులో జరిగే చివరి ఇంటర్వ్యూలో సెలక్షన్ చేసి వివిద కంపనీలలో ఉద్యోగాలు పొందుతారని కరస్పాడెంట్ పోతని ప్రవీణ్ తెలిపారు.

ఈ సందర్భంగా పోతని ప్రవీణ్, ఇంటర్వ్యూ హెచ్‌ఆర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంతో పాటు పరిసర ప్రాంత్రాల విద్యార్థిని విద్యార్థులకు అందరికి అవకాశాలను కల్పించి ఉద్యోగాలు అందిస్తున్నట్లు తెలిపారు. అరుణోదయ కళాశాలలో ఇప్పడి వరకు 12 సార్లు ప్లెస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి ఉద్యోగాలను కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోతన నవీన్ కుమార్‌లతో పాటు ఉపన్యాసకులు పాల్గొన్నారు.

కవితకు పట్టిన గతే ఎంపీ అర్వింద్‌కు పడుతుంది

● బీఆర్ఎస్, బీజేపీలది బాండ్ పేపర్ రాసిచ్చే సంస్కృతి ● కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు

మల్లాపూర్, ఏప్రిల్, 28 : నాయకులు, కార్యకర్తలను పట్టించుకోని ఎంపీ అర్వింద్‌కు కవితకు పట్టిన గతే పడుతుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గం ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో బూత్ లెవెల్ కమిటీ సమావేశాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలోని పాత కొత్త కలయికలతో అందరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. కాంగ్రెస్‌పైన ఉన్న ప్రేమ, అభిమానంతో వివిధ పార్టీల నుంచి కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారు. కష్టపడ్డ వారిని గుండెల్లో పెట్టుకుంటామని, ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటామన్నారు. ప్రజా ప్రభుత్వంలో వచ్చే ఐదేళ్ల కార్యకర్తల కోసం కష్టపడుతామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలకు అండగా ఉండే బాధ్యత తమపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ కమిటీల్లో తనకు స్థానం ఉంటుందన్నారు. ఎంపీ అర్వింద్ అబద్దాల కోరు అని, పార్టీలోని వారికి టికెట్ ఇస్తానని అందరికి ఆశ చూపి మోసం చేశాడని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులవి బాండ్ పేపర్‌లు రాసి ఇచ్చే సంస్కృతి ఉందని, వాటితో ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అందరికి న్యాయం చేసే సెక్యులర్ పార్టీ, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అత్యధిక మోజార్టితో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్లే, బీజేపీకి వేసి గెలిపించిన అభ్యర్థి అడ్రస్ లేకుండా పోతాడన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే విద్యా, వైద్యం, సాగు, తాగు నీరు, ఉచిత కరెంటు, బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. రాబోయే పదిహేను రోజులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతిరెడ్డి, మల్లయ్య, చంద్రశేఖర్, బుచ్చిరెడ్డి, నల్ల బాపురెడ్డి, లక్ష్మారెడ్డి, గంగనర్సయ్య, శ్రీనివాస్, రాజేందర్, జమాల్, శేఖర్, నర్సారెడ్డి, ఆనంద్, భూమయ్య, జీవన్‌రెడ్డి, రమేష్, భూమయ్య, రాజారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జువ్వాడి నర్సింగరావు

అర్వింద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 28 : నిజామాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌కు మద్దతుగా జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారప ప్రధాని మోదీ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దగంగారాం, రమేష్, భరత్, సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు మద్దతుగా..

మల్యాల, ఏప్రిల్ 28: కరీంనగర్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా మల్యాలలో ఆదివారం ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి ఎంపీగా సంజయ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చక్రంగౌడ్, గాజుల మల్లేశం, నక్క ఆనందం, మధు పాల్గొన్నారు.

కొడిమ్యాల : కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండల బీజేపీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో, మండలంలోని అప్పారావుపేట, తిప్పయ్యపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల కు ఏమి చేయలేదని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బండి సంజయ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, రా కేష్, పద్మ, రాజేశం, తిరుపతిరెడ్డి, అంజయ్య, భూమేష్, మహేందర్, రాజు ఉన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

వెల్గటూర్, ఏప్రిల్ 28: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం మం డలంలోని కిషన్‌రావుపేట నాగపల్లి లక్ష్మి నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో వెల్గటూర్ ఉమ్మడి మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే ప్రజలు ఆపార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ ఎన్నో సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరేలా కృషి చేశారని, ఎంపీగా లక్ష యాభై వేల మెజార్టీతో గెలుపొం దడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్, ఎండపల్లి మండలాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాం చంద్రం గౌడ్, సింహాచలం జగన్, ఎంపీపీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు రాంరెడ్డి, రత్నాకర్, ప్రదాన కార్యదర్శి జూపాక కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్లు పత్తిపాక వెంకటేష్, ఏలేటి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని నార్సింహునిపేట, ఎల్లాపూర్ గ్రామాలలో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన కూతరు నందిని ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్ల కాలంలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్దిని చూసి ఓట్లేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు బాబుస్వామి, రంగు గంగాధర్, నారెడ్డి రాజిరెడ్డి, రాజేశ్వర్ రావు, స్వామి పాల్గొన్నారు.

పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణోత్సవం

తంగళ్ళపల్లి, ఏప్రిల్ 28 : తంగళ్లపలి మండలం సారంపల్లిలో ఆదివారం పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్స వం నిర్వహించారు. ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పీటీసీ పుర్మాణి మంజుల లింగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ సంఘం నాయకుడు మునిగల్ అంజయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం మధుకర్, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క శేఖర్, నగరం సత్యనారాయణరెడ్డి, సుద్దాల శ్రీని వాస్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జగిత్యాలలో తనిఖీలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 28: జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, మంచినీళ్ల బావి, బైపాస్ రోడ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. 27 లీటర్ల అక్రమ మద్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకుని కేసులు నమోదు చేశారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు పట్టుకుని జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో సీఐ వేణుగోపాల్, ఎస్సైలు నరేష్ , మన్మధరావు ఉన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాయికల్, ఏప్రిల్ 28: మండలంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మితమైన పోచమ్మ ఆలయంలో ఆదివారం పోచమ్మ, పోతరాజు బలిపీఠం, సారలమ్మ, నీరలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ముగిశాయి. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేములవాడ వేద పండితులు కె.రాజేందర్ శర్మ పర్యవేక్షణలో మూల విగ్రహాలను ఆలయంలో ప్రతిష్ఠించారు. అనంతర శాంతి కల్యాణం, బలిహరణం నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో పాటు అమ్మ వారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి, నాయకులు అనుపురం రాజన్న, సింగిల్ విండో డైరెక్టర్ నాగుల మల్లయ్య, యాచమనేని దీపక్ రావు, గడ్డం రాజరెడ్డి, సూర పాపయ్య, అర్చకులు చొప్పకట్ల కార్తీక్, నందగిరి భాను, గోవిందుల శ్రీనివాస్, ఎస్‌పీ రవి ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో నీళ్ల ట్యాంక్ ఎక్కిన యువకుడు

మల్యాల, ఏప్రిల్ 28: మల్యాలకు చెందిన ఓ యువకుడు మద్యం మత్తులో నీళ్ల ట్యాంక్ ఎక్కాడు. మార్కండేయ ఆలయం వద్ద గల ట్యాంక్‌పైకి ఎక్కిన సదరు యువకుడిని కాసేపటికి కుటుంబసభ్యులు కిందకు రప్పించారు. అయితే మద్యంలో క్రిమిసంహారక మందు తాగా డనే అనుమానంతో జగిత్యాలలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం కోలుకున్నట్లు తెలియగా ట్యాంక్ ఎక్కడానికి కారణాలు తెలియరాలేదు.

కొండగట్టులో వృద్ధురాలి అదృశ్యం

మల్యాల, ఏప్రిల్ 28: కొండగట్టుకు దైవదర్శనంకు వచ్చిన మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ వృద్ధురాలు అదృశ్యమైనట్లు ఎస్సై అబ్దుల్‌రహీం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లికి చెందిన మంచర్ల మల్లేష్ కుటుం బసభ్యులతో శనివారం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చారు. అనంతరం దిగువ కొండగట్టులో భోజనాలు చేశాక మల్లేష్ తల్లి భూమక్క బయటకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యులు పలు చోట్ల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని కోరారు.

వంద శాతం ఓటు హక్కు నమోదుపై అవగాహన

కోరుట్ల, ఏప్రిల్ 27 : వంద శాతం ఓటు హక్కు నమోదుపై ఆదివారం జిల్లా పౌరసరప రాల అధికారి భీమ్ కుమార్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాల ద్వార కళాకారులు అవగా హన కల్పించారు. ఓటు హక్కు వినయోగంపై ఓటర్లకు పాటలు, నాటిక రూపంలో అవగాహ న కల్పించారు. ప్రస్తుత పరిస్థితిలో ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ఎండ తాపం తీర్చకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఓటింగ్ రోజు ఎండ వేడికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ వంద శాతం ఓటు హక్కు నమోదు కావాలని ఓటర్లను కోరారు. కళాకారులు మహిపాల్, రాజేం ధర్, ప్రవీణ్, అశోక్, రమేష్, సురేష్, ప్రకాష్, పోచయ్య, రాజ్‌కుమార్, రాజేశ్వరి, రమ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండ

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 28 : గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జ్ కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు శివారులో శనివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయిన తాటి ఈత వనాలతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారి తొలగించిన తాటి చెట్లను ఆదివారం పరిశీలించారు. చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌లకు ఫిర్యా దు చేయాలని గౌడ సంఘం నాయకులకు సూచించారు. కాలిపోయిన సంఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని, నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, పీసీసీ రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, యెల్లె లక్ష్మీనారాయణ, వైద్యశివప్రసాద్, గడ్డం నర్సయ్య, వేల్మల తిరుపతిరెడ్డి, నళినీకాంత్, నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, బూర యాదగిరి, గుండ్లపల్లి గౌతమ్ పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవ మూర్తుల ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం



ప్రత్యేక పూజలలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల, ఏప్రిల్ 27 : పట్టణంలోని సాయిరాంపుర కాలనీలోని భక్త అంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం సీతారామచంద్ర, పంచముఖ అంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బ్రహ్మణగారి శంకర్ శర్మ మత్రోత్చరణ మద్య దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చన అభిషేక కార్యక్రమాలను జరిపి ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తుల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యవచనం, గౌరి, గణపతి, సర్వతో భద్ర మండల, యెగిని, వాస్తు, నవగ్రహ స్థాపన, జల పుష్ప, ద్యాన శయ్యాది పూజలను నిర్వహించి స్థాపిత దేవత హోమం జరిపారు. ఈ సందర్భంగా మహిళలు విష్ణు, లలిత శాస్త్ర పారాయణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటి సభ్యులు దురిశెట్టి సత్యనారాయణ, ప్రశాంత్, కిరణ్, కుంచె కుమార్ స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ పాల్గొన్నారు.

వైభవంగా.. మహాలక్ష్మి రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, ఏప్రిల్ 28: మహాలక్ష్మి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ మహాలక్ష్మి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. అర్చకులు కొరిడె బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో పలు వీధుల్లో రథాన్ని ఊరేగించారు. పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. అంతకు ముందు ధర్మపురి ఆలయం పక్షాన గోదావరి నది వద్ద గల దేవస్థానమునకు ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు ప్రతి సంవత్సరము వలె ఈ యేడాది కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, వేదపండితులు ముత్యాల శర్మ, నంబి నరసింహమూర్తి, కల్యాణ్, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, అభిషేక్ పురోహితులు రాజగోపాల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయం పక్షాన తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న సిబ్బంది